# 9

## ఒమ్రీ

# దేవుడు లేని విజయము

*మూల వాక్యము: 1 రాజులు 16:23-28*

ఎన్నుకొనే స్వతంత్ర్యం దాచబడిన భాగ్యమును భయానకమైన భాద్యతయునై ఉన్నది. మన శీలములను, గమ్యాలను ఎన్నిక చేసికొనే అవకాశాన్ని దేవుడు ప్రసాదించాడు అనేది ఎంత గంభీర్యమైన భావనయైయుందో! ఆదినుండి అంతంవరకు నింపబడినదై దేవుడు నరుడు జీవితము అనేవాటితో గుప్తపరచబడిన ఇంత భారభరితమైన మరొక సత్యాన్ని కనుగొనటం కష్టమైయుంటుంది. దేవుడు మనలను సృజించినప్పుడు మనము అలా కోరుకొన్నట్టయితే ఆయనను మన జీవితంలోనికి రాకుండ మన హృదయాలను మూసివేసికొనగల శక్తిని దేవుడు మనయందుంచాడు. ఈ మహా విశ్వానికి ఏలికయై, సృష్టికర్తయై, సర్వాధికారియైన దేవునికి "లేదు" అని చెప్పగలిగిన హక్కును ఆయన మనకు ప్రసాదించాడు.

**స్వేచ్ఛాచిత్తము, దేవుడు**

స్వాతంత్ర్యము అనే వరములో మానవ ఇష్టాయిష్టాలకు, నిర్ణయాలకు ఆలోచనలకు హాని పొందదగిన స్థితిలో దేవుడు తన్నుతాను నిలుపుకొన గోరినట్టు గుప్తమైయుంది. ఆయన పిల్లలను కోరుతున్నాడు. మానవ సైజులోనున్న బొమ్మలను కాదు. మనము ఆయనను ఆరాధించాలని కోరుకుంటున్నాడు. ఆయనపట్ల మనము ప్రేమతో కోరుకున్న మన కోర్కెతో మనం ఆయనను ఆరాధించాలని కోరుకొంటున్నాడు. ఆయన ఏమైయున్నాడో మనము ఎరిగి గుర్తించి ఇష్టపూర్వకంగా అలా చేయవలేనేగాని మన కోర్కెలకు విరుద్ధంగా ఆయనను ఆరాధించుటకు బలవంతపెట్టబడినందున కాదు. తాను నిరాకరింపబడే రిస్కులో తన్నుతాను కనుపరచుకొనుటకు దేవుడు ఎన్నుకున్నాడు. అది సరియైనదని అలా చేయుట ఉత్తమమని మనము తీర్మానించుకొన్న దానినిబట్టి ఆయనను సేవించే అవకాశం మనకు కలిగియుండునట్లు ఇలా జరిగించాడు. ఎన్నిక చేసికొనే అవకాశంతో దేవుడు, నరుని శక్తిగలవాడైయుండునట్లు చేసిన దేవుని అభీష్టాన్ని ఆయన యొక్క దైవికమైన నిగర్వమని చెప్పబడింది. (దేవుడు నరుని ఎన్నిక చేసికొనే శక్తిగలవాడైయుండునట్లు చేసాడు, ఇట్లు చేసిన దేవుని అభీష్టాన్ని ఆయన యొక్క దైవికమైన నమ్రత అని చెప్పబడింది).

అతి శ్రేష్ఠమైన నీతిగల, ఉత్తమమైనవాటిని కోరుకొనేలా, విడదీసి పరిశోధించగల మనస్సులను దేవుడు మనకిచ్చాడు. సరియైనదానిని మనము ఎన్నిక చేసికోటానికి అనువుగా తప్పును కోరుకోగలిగిన అవకాశాన్ని కూడ ఆయన మనకు సాధ్యం చేసాడు. మంచి యొక్క ఉనికిని ఇష్టపడే సామర్థ్యాన్ని నరుడు కలిగియుండునట్లుగా చెడు యొక్క ఉనికిని ఆయన అనుమతించాడు.

## స్వేచ్ఛాచిత్తము, నరుడు

నరుని యొక్క నైతిక స్వాతంత్ర్యము నరుని స్వభావ స్వరూపమును, నరుడేమైయున్నాడో అనేదానిని సూచిస్తుంది. వాడు కీలుబొమ్మ కాదు సరిగదా, బుద్ధిలేని జంతువు కూడ కాడు, గాని దేవుని స్వరూపములో చేయబడిన ఆలోచించు ఆత్మయై యున్నాడు. ఆలోచించే, ప్రేమించే, గౌరవించే జీవియై ఉన్నాడు; అంతేగాక ద్వేషించే, తృణీకరించే, నిరాకరించే జీవియై కూడ ఉన్నాడు.

నరుని స్వాతంత్ర్యము తగులబడి లేకుండ వచ్చేది కాదు. వాని తలంపులకు, చర్యలకు తన్ను చేసినవానికి చివరిగా బాధ్యుడైయుండునట్లు అతడు చేయబడ్డాడు. మనకు ఈ స్వాతంత్ర్యము యిచ్చుటలో దేవుడు రిస్కు తీసికొన్నాడు. అయితే ఇది కలిగియుండుటలో మనకు కూడ రిస్కుంది. దేవుని, సత్యాన్ని మనము నిరాకరింప కోరుకొన్నట్టయితే మనము కోరుకున్న తప్పుడు కోరికలకు జవాబు చెప్పవలసినవారమైయున్నాము. ఆధిక్యతకు బాధ్యత అవసరమైయుంటుంది.

## స్వేచ్ఛాచిత్తము, జీవితము

కోరుకొనే స్వాతంత్ర్యమును మనకిచ్చియు దేవుడు మానవ జాతిని భరించుచున్నాడు. అవును, ఆయన భరించటానికి (సహించటానికి) అభీష్ట పరిమాణాలున్నాయ్. అయిన వాటి మేరలో – కొంత కాలం మట్టుకు – నరుడు తనకిష్టంవచ్చినట్లు చేయవచ్చు. దేవుడు లేకుండ, ఆయన చిత్తమునకు వ్యతిరేకంగా (ఆయన చిత్తంతో సంఘర్షణపడుతూ) మనము జీవించగోరినట్లయితే మనం సంపూర్ణంగా మన శరీరం యొక్క బలమందు జీవించవచ్చు. దేవుడు మనకు ప్రసాదించిన జీవితపు పరిధిలో మనము జీవించుతూ, శ్వాసించుతూ వుంటాం. మనము జీవించే ప్రతి క్షణంలోను ఆయన మంచితనంలో మనము పాలుపొందుతున్నప్పటికిని తనతో నడుచునట్లు దేవుడు మనలను చేయడు. భూమిమీద మన జీవిత ప్రయాణంలో ఆయన లేకుండ మనము జీవించ కోరవచ్చు. ఆయన మనకు ప్రసాదించే అదనపు సహాయమును అలక్ష్యం చేసి కేవలము ఆయన యొద్దనుండి పొందిన మానవ బలముతోనే జీవింప కోరవచ్చు.

దేవుడు మన జీవితాలలో చురుకుగానుండి మన పక్షముగా తన్నుతాను బలవంతునిగా కనుపరచుకొనుటకు ఆత్రుత కలిగియున్నాడు (2 దినవృత్తాంతములు 16:9). నీతిమంతుని బలపరచి అతని పడకుండ నిలుపుటకు ఆయన వానితో నడుస్తాడు. దుష్టునినుండి ఆయన తన సహవాసాన్ని వెనుకకు తీసికొంటాడు (సామెతలు 28:9). ఆయన వానిని మానవ బలానికి విడిచిపెడతాడు – లేదా మనము కొన్నిసార్లు అన్నట్టు

"తన కండర బలానికి విడచిపెడతాడు." ప్రతివాని హృదయంలో దేవుడు మాత్రమే నింపగల ఖాళీ, "దేవుని ఆకారపు రంధ్రము" ఉంటుంది; ఆ ఖాళీని దేవుడు నింపేలా అతడు అనుమతింపకపోవచ్చు. విధేయుడైన నరునికి దేవుడు ప్రత్యేకమైన దీవెనలు యిస్తాడు. వానిని ప్రోత్సహించుటకు, శక్తిగలవానిగా చేయుటకు, ఉల్లసింపజేయుటకు ఆయన కోరుకొంటాడు. అయితే నరుడు ఈ ప్రత్యేకమైన దీవెనలను దేవుని కృపాహస్తమునుండి, అంగీకారమునుండి పొందకుండునట్లు కోరుకోవచ్చు.

దేవుడు లేకుండ ఒక వ్యక్తి వాస్తవంగా ఎలాటి జీవితాన్ని జీవించగలడు? ఎలాటి కార్యాన్ని అతడు సాధించగలడు? ఆయన మనకు అనుగ్రహించిన స్వాతంత్ర్యాన్నిబట్టి మానవుడు అధికమైన సాధనను చేయుటకు ఆత్మ సంబంధమైన కుటుంబానికిని ఆయన చిత్తము యొక్క పరిధికి వెలుపటను కొంత మేరకు అధిక సాధన చేయునట్లు ఆయన వానికి అనుమతిస్తాడు. ఆయన లేకుండ కొంతవరకు విజయవంతంగా జీవించే ఈ అనుమతి దేవుని కృపను ఆయన మంచితనాన్ని కనుపరుస్తుంది. అంతేగాక ఆయన మనకు ప్రసాదించిన నైతిక స్వాతంత్ర్యపు మేరను అది చూపుతుంది.

ఇశ్రాయేలీయుల ఏడవ రాజైన ఒమ్రీచే దేవుడు లేకుండ జీవితపు సాధన ఉదహరింపబడింది. అతడు క్రీ.పూ. 885నుండి 874వరకు పాలించాడు; విభాగపు ఏలుబడిలో నాలుగు లేక ఐదు సంవత్సరాలు, ఏక ఛత్రాధిపతిగా[1] ఆరు లేక ఏడు సంవత్సరాలు పాలించాడు. అతడు మూడవ రాజ వంశ స్థాపకుడు. అది మూడు తరాలకును నలుగురు రాజులకును విస్తరించింది. ఇంతవరకు ఉత్తర రాజ్యంలో కలహం చేయగలవాడును నిశ్చయంగా బహు సమర్థుడునైన రాజునైయున్నాడు.

> యూదారాజైన ఆసా యేలుబడిలో ముప్పది యొకటవ సంవత్సరమున ఒమ్రీ ఇశ్రాయేలువారికి రాజై పండ్రెండు సంవత్సరములు ఏలెను; ఆ పండ్రెండింటిలో ఆరు సంవత్సరములు అతడు తిర్సాలో ఏలెను (16:23).

ఒమ్రీని గూర్చి ప్రత్యేకంగా గుర్తించవలసినది, ఆలోచనలు రేకెత్తించునది ఏమంటే అతడు తన జీవితాన్ని దేవుడు లేకుండ జీవించాడు. ఆశ్చర్యమైన విజయాన్ని అతడు సాధించాడు. కాని అతడు దానిని దైవికమైన బలముతో కాక తన హస్త బలముతో సాధించాడు. దేవునిచే మానవునికి అనుగ్రహింపబడిన స్వేచ్ఛాచిత్తమును బలపరచినందున గొప్ప సాధనలను దేవుడు లేకుండానే మనిషి సాధించాడనేదానిని అతడు గుర్తు చేస్తున్నాడు.

ఒమ్రీని ఉదాహరణగా ఉపయోగించి, దేవుడు లేకుండ దేవుడు ప్రసాదించిన మానవ స్వేచ్ఛాచిత్తము ఏమి చేయ అనుమతింపబడుతుందో చూడు.

## శక్తివంతమైన బలం

మొదటిగా, శరీరమందు, మానవ బలంలో గొప్ప శక్తిని ఒమ్రీ సంపాదించాడు. సైనికుడుగా గొప్ప కీర్తిని గడించాడు. యుద్ధమందు ఇశ్రాయేలును దాటి కూడ గౌరవ పదమైన నేర్పును సంపాదించాడు. తనకు కలిగిన సామర్థ్యము మరియు అతడు

పెంపొందించుకున్నది చేర్చి పరిశుద్ధాత్మ "అతడు అగుపరచిన బలము" అని ఎత్తి చూపాడు. 16:27లో తన జీవితము యొక్క సంగ్రహ భాగంగా ఈ మాటలను గమనించు:

> ఒమ్రీ చేసిన యితర కార్యములను గూర్చియు అతడు అగుపరచిన బలమును గూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

జీవితానికి అతడు ఏర్పరచుకొన్న విగ్రహ సంబంధమైన విధానములో కూడ, నాశనమునుండి దేశాన్ని రక్షించడానికి ఒమ్రీ సాధనమైయ్యాడు. తిబ్నీ మరణానంతరం, దిక్కు తోచని స్థితిలోనున్న దేశానికి ఒమ్రీ యొక్క పటిష్టమైన నాయకత్వము స్థిరత్వాన్ని చేకూర్చింది. విభజనవలన బలహీనమైన ఇశ్రాయేలు ప్రక్కనున్న అర్మేనియా అష్షూరు అను రేగుచున్న శక్తివంతమైన రాజ్యాలకు లోనైన పరిస్థితులలో ఉండింది. ఇశ్రాయేలీయులలో త్వరలోనే బలమైన దిక్సూచు లేకుండయుంటే, తప్పక ఆ దేశము జయింపబడియుండేదే. ఒమ్రీ అవసరమైన నాయకత్వాన్ని యిచ్చాడు.

ఒమ్రీ ఎంత శక్తివంతమైన నాయకత్వాన్ని యిచ్చాడంటే ఒమ్రీ యొక్క రాజవంశము కూలద్రోయబడిన చాలా కాలం తరువాత కూడ – అష్షూరు ఏలికలైన తిగ్లత్పిలేసెరు, శారగన్‌వంటి రాజులు పాలస్తీనాను "ఒమ్రీ యొక్క యిల్లు" అన్నారు. అంతవరకు నిస్సందేహంగా అతడు ఇశ్రాయేలు యొక్క బహు సమర్థవంతమైన ఏలికయైయున్నాడు.

ఏదియెలాగున్నా, ఒమ్రీ యొక్క బలము యెహోవా యొక్క శక్తినిబట్టి గాక శరీర సంబంధమైన తన బలమునుబట్టి ఉన్నట్టు జ్ఞాపకముంచుకోవాలి. కొందరన్నట్టు ఏ మానవ సాధనయైన యెహోవా బలము ద్వారా వస్తుందనటం తప్పయి ఉంటుంది. దేవుడు దాన్ని జరుగనిస్తాడు, కాని దాన్ని ఆయనే అనుగ్రహించనవసరం లేదు. ఒమ్రీ బలముగలవాడైయున్నాడు, అయితే ప్రభువునందు కాదు. దావీదు యెహోవాయందు బలముగలవాడైయున్నాడు; ఒమ్రీ అయితే శరీరమందు బలముగలవాడైయున్నాడు. ఈ వ్యత్యాసాన్ని నిశ్చయంగా గమనించాలి.

నేడు మన చుట్టు చూస్తుంటే, లోకంపైన ఆధిపత్యం చేసే సామ్రాజ్యాలు విజయ వంతమైన సంస్థలు, బలీయమైన ఉద్యమాలు కనిపిస్తాయి. అవి మానవ దూరదృష్టి మీద, బలంమీద అంతంలేని శ్రమమీద కట్టబడి ఉన్నాయ్. అవి దేవునినుండి వచ్చినవి కావు; మానవ బలంనుండి వచ్చాయ్. యుద్ధాన్ని జయించడానికి ఒక సైన్యం ఎవడైన నడిపించాడనే వాస్తవం, ఒక జట్టును విజయానికి నడిపించడం లేదా కల్పిత కథవంటి నిజానికి ఒక గుంపును నడిపించడం – దేవుడు తనతో ఉన్నాడనడానికి రుజువు కాదు. ఇవన్నియు దేవుడు వాటిలో ఒక భాగంగా లేకుండనే చేయబడవచ్చు. దేవుడు ప్రజలకు తెలివిని, వారు అలా కోరుకొన్నట్టయితే ఆయన లేకుండనే సాధించడానికి శక్తిని, స్వాతంత్ర్యాన్ని దయచేసియున్నాడు.

కొద్ది సంవత్సరాల క్రిందట ఒక విశేషమైన క్రీడాకారుడు లోక వ్యాప్తమైన పరిస్థితిని సంపాదించాడు. అతని పేరు ప్రసిద్ధియైన ఇంటి పదముగా మారింది. అతడు ఆడినప్పుడు ప్రతిసారి గెలిచాడు. ఎన్నడూ లేనంత "శ్రేష్ఠుడుగా" అతడు గుర్తింపబడ్డాడు. అతనితో పోటీపడేవాడు భయపడుతూ ఉండేవాడు. దేవుని హస్తము అతని మీద ఉన్నట్టుగా

అతడు ఓడిపోయేవాడు కాడు. సంవత్సరాలు గడిచాయి. అతని "విజయమంతమైన దినాల్లో" అతడు జీవించిన విధానం బహిరంగంగా జనులకు తెలియవచ్చింది. తన పాపానికి అతడు చెడ్డ ప్రసిద్ధిని సంపాదించాడు. అతడు స్వార్థపరుడును యితరులపట్ల అమానుష్యంగా ప్రవర్తించేవాడయ్యాడు. ప్రకృతి సిద్ధమైన సామర్థ్యంతో, సిద్ధపాటుతో, మానవ జ్ఞానంతో – అంటే తన హస్త బలంతో అతడు విజయాన్ని అనుభవించాడు. దేవుని ప్రత్యేకమైన నడిపింపు, సహవాసము లేకుండనే అతడు దీన్ని జరిగించాడు.

ఒమ్రీ సంగతి కూడ అదే. అతని ఆత్మ లేక హృదయం దేవునికి అవిధేయతలో కొనసాగిన – అతడు దీన్ని తన హస్త బలంతో సాధించాడు. "నిజంగా దేవునిచే దీవించబడినవాడు" అని చూచిన ప్రజలు అతన్ని భావించినా – నిజానికి అతడు దేవుని సహవాసానికి వెలుపట ఉన్నాడు. ప్రకృతి సిద్ధమైన నిపుణత మరియు సామర్థ్యము అతడు పొందినవాడైయున్నాడు. అయితే అతడు దుష్టుడైయుండి దేవుని యిష్టమును వ్యతిరేకించుటలో కొనసాగినట్లు ప్రకటించడానికి మనకు లేఖనముల సాక్ష్యముంది.

## అభ్యాస సిద్ధమైన దృష్టి

ఒమ్రీ తన శరీరపు బలమందు మితిమించి చేసిన మరొక విధానం ఏమంటే అతడు అభ్యాస సంబంధమైన జ్ఞానము, దూరదృష్టిని ఉపయోగించాడు. దేశాన్ని నడిపించడంలో అతడు యోచించుతూ ఉండగా అతనికి నూతన రాజధాని నగరు అవసరమన్నట్టు తీర్మానించాడు. దేశానికి తగిన మరియు సంరక్షించగల ఒక రాజధానిని అతడు యోచించాడు. షోమ్రోనును అతడు ఎన్నిక చేసికొన్నాడు. షెకెము, పనూయేలు, తిర్సా అనేవి యరోబామునుండి ఒమ్రీ దినాలవరకు రాజధానులుగా వినియోగింపబడేవి. అవి చాలనివి అన్నట్టు ఒమ్రీ గుర్తించాడు. అవకాశాన్ని అతడు తూకం వేసి తూచిన తరువాత, షెమెరు అనువాని సొంతమైన ఒక కొండను అతడు ఎన్నిక చేసికొన్నాడు. ఆ కొండను షోమ్రోను లేక "సమరయ" అని పిలిచాడు. "దిట్టపరచబడిన కొండ" అని దాని అర్థమై ఉండవచ్చు.

> అతడు షెమెరునొద్ద షోమ్రోను కొండను నాలుగు మణుగుల వెండికి కొనుక్కొని ఆ కొండమీద పట్టణ మొకటి కట్టించి, ఆ కొండ యజమానుడైన షెమెరు అనునతని పేరునుబట్టి తాను కట్టించిన పట్టణమునకు షోమ్రోను అను పేరు పెట్టెను (16:24).

సమరయ కొండ షెకెమునకు ఏడు మైళ్ల వాయవ్యంగా ఉంటుంది. అది మూడు వందల అడుగుల ఎత్తులో ఉండి చుట్టును యితర పర్వతములచేత చుట్టబడి ఉంటుంది. దానిపై దండెత్తేవాడు ఏ వైపునుంచైన కొండలెక్కే పరిస్థితులో ఉంటుంది. అది ఉత్తర దక్షిణ రహదారులను నియంత్రిస్తు (ఆజ్ఞాపిస్తూ) ఉంది. అలాటి కీలకమైన స్థలమది.

రాజధాని నగరుగా ఒమ్రీ ఆ చోటును ఎన్నిక చేసికొనడానికి సంబంధించి అందులోని జ్ఞానాన్ని దీర్ఘ దృష్టిని స్థాపిస్తుంది. ఉత్తర రాజ్యము క్రీ.పూ. 722లో అంతమయ్యేవరకు షోమ్రోను విలువైన రాజధాని నగరుగా కొనసాగింది.

పరిశుద్ధులకు జ్ఞానములో ప్రత్యేకత ఉండదు. విగ్రహారాధికుడు అనేకంగా తన తెలివిని ఉపయోగించి దేశాన్ని సమాజాన్ని మంచిగా ప్రభావితం చేసే యుక్తమైన నిర్ణయాన్ని తీసికొంటాడు. ఏదియెలాగున్నా అతడు తీసుకొన్న స్థిరమైన నిర్ణయాలు వాటంతట అవే దేవుడు తనతో ఉన్నట్టు అర్థం యివ్వవు. దేవుడు తనకు ప్రసాదించిన మంచి తెలివిని ఉపయోగించి అతడు ఆ మంచి నిర్ణయాలు తీసుకొన్నాడనే భావన వస్తుంది. మంచి నిర్ణయాలు తీసుకొన్నప్పుడు సాధారణంగా మంచి ఫలితాలు వస్తాయి.

విగ్రహారాధన చేయు తల్లిదండ్రులను నేనెరుగుదును. అయితే వారు బిడ్డలను పెంచుటలో న్యాయమైన మంచి కోర్కెలను కలిగి ఉంటారు. వారు తమ పిల్లలతో కాలం గడుపుటకు యిష్టపడుతుంటారు. వారి ఆరోగ్యాన్ని యోగ క్షేమాన్ని శ్రద్ధగా చూస్తారు. వారి భవిష్యత్తుకు మేలుకరమైనవాటిని యివ్వ కోరుకుంటారు. అయినా వారు దేవుడు లేకుండ తమ జీవితాన్ని గడుపుతారు.

ఒక కుటుంబము ఏకముగా కృతజ్ఞతాస్తుతి చెల్లించే ఒక సంవత్సరపు పటాన్ని టి.విపై చూపించబడింది. వారి ఉన్నత స్థాయి యింటి యొక్క ఆదర్శమైన ప్రేమ, సమగ్రత అంగీకారము, సమాధానము ఏకముగానుండుట లేక కలిసియుండుట అనేవి ప్రదర్శింపబడ్డాయి. గృహంలో ఎవరు కోరుకోగలిగినా ఏదైనను ఉన్నట్టు కన్పించింది. వారు భోజనము చేయుటకు సిద్ధపడగా వారిలో ప్రతి ఒక్కరు దేవునికి ఎలా కృతజ్ఞత కలిగియున్నారో ప్రస్తావించబడింది. వారి తండ్రి వారిలో ప్రతి ఒక్కరిని అడిగాడు. వారి కృతజ్ఞతను ఒక్కొక్కరు వ్యక్తపర్చుతూ వచ్చారు. అయినా ఒక భావన లోపించింది: దేవుడు ప్రస్తావించబడలేదు. ఈ కుటుంబం దేవునికి ఏ స్తుతులు చెల్లించలేదు. అది నీ హృదయాన్ని పగులగొట్టాలి. ఈ పటం తరచుగా చూపబడింది – ఇల్లు, కుటుంబము, భోజనము సరదా ప్రేమ అనే ప్రతిదీ దాని దాని స్థలములో ఉంది – అయితే అది దేవుడు లేని జీవితం.

ఒమ్రీ బహు వివేకి అయినట్టు కనిపిస్తాడు. దేశముకొరకైన దూరదృష్టి అతనికుంది. అతడు కొన్ని మంచి తీర్మానాలు చేసాడు. అయిన, అతనికి భయంకరమైన నల్ల మచ్చ ఉంది: అతడు సంపూర్ణంగా దేవుడు లేకుండ జీవిస్తున్నాడు. అతని బలపర్చేది అతని హస్త బలమే. శాశ్వతమైన దేవుని కరములు కావు.

## స్థిరమైన అపఖ్యాతి

దేవుడు లేకుండ ఒమ్రీ సాధించిన అపఖ్యాతి మరొకటి. కేవలం కొద్దిమంది సాధించిన ప్రజాభిమానం అతనికుంది. ఒమ్రీ పేరు ఇశ్రాయేలులో గౌరవించబడటం మాత్రమే గాక రానున్న అనేక సంవత్సరాలకు ఇశ్రాయేలు వెలుపట కూడ యిది గౌరవించబడింది.

అష్షూరీయులు శిలా శాసనాల్లో ఉదహరించబడిన మొదటి యూదుల రాజు పేరు అతనిదే. మోయాబీ రాతిమీద అతని పేరు రెండుసార్లు ప్రస్తావించబడింది. ఆగష్టు 19, 1868లో ఒక జర్మనీ మిషనరీ డిబోన్ అనే మోయాబీయుల ప్రాచీన పట్టణపు శిథిలాలకు సమీపంగా క్యాంపు వేసాడు. తన దేరాకి పది నిమిషాల నడక దూరంలో ఒక శిలా

శాసనము పడియున్నట్టు ఒక గైడు అతనికి చెప్పాడు. ఆ చోటికి రాగా మూడు అడుగుల పది అంగుళాల ఎత్తులో రెండు అడుగుల వెడల్పులో పదిన్నర అంగుళం మందంలో ఒక నల్ల రాయి స్లాబ్ ఉంది. దాని పై భాగములో దాదాపుగా అర్ధచంద్రాకారపు గుండ్రం ఉంది. దానిపై వ్రాత ముప్పై నాలుగు లైన్ల పొడవు ఉన్నట్టు కనుగొనబడింది.[2]

బహుగా ప్రయాసము, పనియు ఆ రాతిమీద జరిగిన తరువాత ఎట్టకేలకు తర్జుమాలు చేయబడ్డాయి. ఐదవ లైనులోను, ఏడవ లైనులోను ఒమ్రీ పేరు చర్చించబడింది. మోయాబు రాజైన మేషాచే వ్రాయబడి రాతిమీద ఉన్న ఆ లైన్లు ఒమ్రీని గూర్చి యిలా అంటున్నాయ్:

> ఒమ్రీ ఇశ్రాయేలు రాజు. మరియు అతడు మోయాబును అనేక దినములు బాధించాడు,
>
> …
>
> … ఇపుడు ఒమ్రీ మెదేబా అను భూభాగమంతటిని వశపరచుకున్నాడు. మరియు అతడు తన దినములయందు తన కుమారులలో సగము దినములు (లేక అతని కుమారుడు), దానియందు తన నలబైయేండ్ల కాలము కాపురముండెను; …[3]

మేషా మోయాబు రాజు ఈ శిలా శాసనము కొరకు వ్రాసినవాడు 2 రాజులు 3:4లో సూచించబడ్డాయి:

> మోయాబు రాజైన మేషా అనేకమైన మందలుగలవాడై లక్ష గొఱ్ఱపిల్లలను బొచ్చుగల లక్ష గొఱ్ఱెపొట్టేళ్లను ఇశ్రాయేలు రాజునకు పన్నుగా యిచ్చుచుండువాడు.

ఆ రాతిమీద మేషా డంబాలు చెప్పుకున్నాడు. అతని తండ్రి ఒమ్రీచే ఓడింపబడ్డాడు, అయితే తన తండ్రి పోగొట్టుకున్న భూభాగాన్ని తిరిగి పొందగలిగాడు. ఆ భూభాగాన్ని తిరిగి తీసికోగలిగేడనే వాస్తవమందు మేషా మహిమపర్చటానికి మేషా పరిపాలనలో చివరి భాగమందు రాతియందు అది చెక్కబడింది. ఇది అహాబు మరణానంతరం అయి వుండొచ్చు. తన ఏలుబడి కాలంలో ఒమ్రీ ఎంతటి బలవంతుడో ఆ రాయి సూచిస్తుంది. తన దేశమునుండి చాలినంత సైన్యాన్ని ఒమ్రీ లేపగల సమర్థుడైయున్నట్టు అది సాక్ష్యమిస్తుంది. తిరుగుబాటువలన బలహీనపర్చబడి మోయాబు అంతస్థులోవున్న దేశాన్ని ఒమ్రీ ఓడించగల సమర్థుడైయున్నాడు. తనకున్న దేశాన్ని మెయిన్‌టైన్ చేయటం మాత్రమే గాక అతని భూభాగాన్ని విశాలపర్చుకోగలిగాడు. మేషా పొగడుకోవటంలో, “మహా గొప్పవాడెవడో నీవెరుగుదువా? అతడు తీసికొన్న భూభాగాన్ని మరల వశం చేసికొన్నా అంటే నేను నిజంగా గొప్పవాడినే, మహా గొప్పవానికంటె గొప్పవాడిని” అని అన్నట్టు అతడు చెప్పుకొన్నాడు.

అవును, ఇశ్రాయేలు మధ్యను యితర దేశాల మధ్యను ఒమ్రీ గొప్ప పేరు సంపాదించుకున్నాడు, దేవుని సహవాసానికి వెలుపట అతడు దాన్ని పొందాడు. ఆత్మ సంబంధమైన అతని స్థితిని గూర్చి తెలుపుటలో బైబిలు పదాలను వ్యర్థం చేయలేదు. తన ముందున్న వారందరికంటె అతడెక్కువ దుర్మార్గంగా నడచినట్టు అది చెప్పుతుంది.

> ఒమ్రీ యెహోవా దృష్టికి చెడుతనము జరిగించి, తన పూర్వికులందరికంటె మరి దుర్మార్గముగా ప్రవర్తించెను. అతడు నెబాతు కుమారుడైన యరోబాము దేనిచేత ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడై దేవతలను పెట్టుకొని, ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు కోపము పుట్టించెనో, దానిని అనుసరించి ప్రవర్తించెను (16:25, 26).

తన కుమారుడైన అహాబుకు యెజెబెలుతో వివాహాన్ని కుదిర్చాడు, తూరుతో తన దేశమునకును ఒప్పందాన్ని స్థిరపరచుటకు కాబోలు. ఈ వివాహ బంధం ఇశ్రాయేలీయులను ఎక్కువగా బాధించింది. అహాబును గూర్చి అది యిలా చెప్తుతుంది:

> నెబాతు కుమారుడైన యరోబాము జరిగించిన పాపక్రియలను అనుసరించి నడుచుకొనుట స్వల్పసంగతి యనుకొని, అతడు సీదోనీయులకు రాజైన ఎత్బయలు కుమార్తెయైన యెజెబెలును వివాహము చేసికొని బయలు దేవతను పూజించుచు వానికి మ్రొక్కుచునుండెను (16:31).

దేవుడు లేకుండ ఒమ్రీ నడిచాడు, మరియు అతని కుమారుడు అతని ప్రవర్తనచే ప్రభావితం చేయబడ్డాడు.

## ముగింపు

ఒమ్రీ ఇశ్రాయేలీయుల మహా గొప్ప రాజులలో ఒకడు. అతడు దేశానికి ఐక్యతను, బలమైన సైన్యాన్ని అంతర్జాతీయ ప్రఖ్యాతిని సంపాదించాడు. అతనికి బలము, దీర్ఘ దృష్టి, మంచి పేరు ఉంది. ఏదియెలాగున్నా, అతని విజయము, శరీర సంబంధమైనదై, భౌతికమైనదై, నరమాత్రమైనదైయుంది.

తనకు ముందు దష్టత్వమందుండినవారందరిని మించి అతని సామ్రాజ్యము కొనసాగింది. అందువలన "ఒమ్రీ యొక్క కట్టడలు" అనే సామెత యెహోవా ధర్మశాస్త్రమును వ్యతిరేకించిన జీవితానికి పాఠంగా నిలిచాయ్. తరువాత, మీకా దినాల్లో తన ప్రవర్తనను బట్టి ఎవరినైన చివాట్లు పెట్టటానికి "ఒమ్రీ యొక్క కట్టడలలో నీవు జీవించుచున్నావని అనేవారు." మీకా 6:16 యిలా అంటుంది, "ఏలయనగా మీరు ఒమ్రీ నియమించిన కట్టడల నాచరించుచు, అహాబు ఇంటివారు చేసిన క్రియలన్నిటి ననుసరించుచు … ."

యూదా రాజైన ఆసా ఏలుబడిలో ముప్పై ఎనిమిదవ సంవత్సరమందు అతడు తన సింహాసనాన్ని అతని కుమారునికి విడిచిపెట్టాడు. అంతకంటె పెచ్చుగా అతనిని గూర్చి చెప్పదగింది లేదు. ఒకని మరణం వచ్చినప్పుడు, అతడు దేవునితో ఉండ వెళ్లాడు లేదా అలాంటిదేదైన చెప్తాతాం. అయితే ఒమ్రీ విషయంలో ఇలాటిదేది చెప్పబడనేరదు. దేవుడు లేకుండ జీవించువాని గూర్చి ఏమి చెప్పబడుతుంది? కేవలము మూడు సంగతులు: అతడు చనిపోయాడు; అతడు పాతిపెట్టబడ్డాడు; అతని స్థలంలో అతని కుమారుడు రాజయ్యాడు.

> ఒమ్రీ తన పితరులతో కూడ నిద్రించి షోమ్రోనులో సమాధియందు పాతిపెట్టబడెను, అతని కుమారుడైన అహాబు అతనికి మారుగా రాజాయెను (16:28).

దేవుడు లేకుండ ఒకడు సాధించిన ఏ విజయమైన ఒట్టిది, బోలైనది, అంతములో నిరీక్షణ లేనిదైవుంటుంది అనే సత్యానికి ఒమ్రీ జీవితము, మరణము నిశ్శబ్దమైన సాక్షులుగా నిలిచి ఉంటాయ్. మనలో ప్రతి ఒక్కనికి దేవుడు ప్రసాదించిన స్వాతంత్ర్యమును బట్టి ఆయన లేకుండ జీవించుటకు, ఆలోచించుటకు, చేయుటకు మనము దేన్ని కోరినా దాన్ని చెప్పుటకు మనలో ప్రతి ఒక్కరు కోరుకోవచ్చు. మనము దేవుడు లేకుండ జీవించ గోరితే, దేవుడు మాత్రమే పూరించగల ఖాళీని, ఖాళీగానే ఉంచిన అనుభవాన్ని మనం కలిగి ఉంటాం. దేవుని పిల్లలు మాత్రమే పొందే దేవుని కటాక్షము అనే కప్పును మనము కోల్పోతాం. అన్నిటికి పైగా మన జీవితాలు "పతనమైనవన్నట్టు" గుర్తించబడతాయి. ఈ జీవిత కాలంలో మనము ఏలాటి విజయము కలిగియున్న చివరి న్యాయాధిపతి యెదుట లెక్క చెప్పవలసినప్పుడు అదే మన స్థితియై ఉంటుంది. ఈ లోకమందు దేవుడు లేకుండ కొంత విజయము యొక్క పరిమాణాన్ని మనం ఎరుగగలం. కాని ఆయన సహవాసము లేకుండ ఆయన కోరినట్టు మనము జీవింప వల్లకాదు. ఈ జీవిత కాలంలో ఆయన లేకుండ మనము నడచినట్లయితే నిత్యత్వంలో ఆయన లేకుండ దీర్ఘ ప్రయాణం చేయవలసి వస్తుంది.

**నేర్చుకోవలసిన పాఠము:**
**దేవుడు లేకుండ కొంత మేరకు ఒకడు విజయాన్ని పొందవచ్చు**
**అయితే అది వ్యర్థమైనదియు, ఫల రహితమైనదియునై ఉంటుంది.**

సూచనలు

[1]ఆసా యేలుబడిలో ముప్పై ఒకటవ సంవత్సరము ఆరంభించి ఒమ్రీ పండ్రెండు సంవత్సరాలు ఏలినట్లు చెప్పబడింది (1 రాజులు 16:23), అయితే యూదా రాజైన ఆసా యేలుబడిలో ఇరవై ఏడవ సంవత్సరమున జిమ్రీ తిర్సాలో ఏడు దినములు ఏలినట్లును, ఒమ్రీ సింహాసనాన్ని తీసికొంటు అతన్ని చంపినట్టును కూడ చెప్పబడింది (1 రాజులు 16:15). తరువాత, ఆసా యేలుబడిలో ముప్పై ఎనిమిదవ సంవత్సరమందు అహాబు ఏల నారంభించినట్లు చెప్పబడింది (1 రాజులు 16:29). ఆసా ఏలుబడి ముప్పై ఒకటవ సంవత్సరమున ఒమ్రీ ఏలనారంభించాడు (1 రాజులు 16:23) అనేది తిబ్నీ మరణానంతరం ఏకైక ఏలికగా ఒమ్రీ ఉన్నదానిని ఇది సూచిస్తుందని గమనించాలి. [2]John D. Davis, "Moabite Stone," *Davis Dictionary of the Bible*, rev. ed. (n.p.: Trustees of the Presbyterian Board of Publication and Sabbath School Work, 1898; reprint, Nashville, Tenn.: The Varsity Company, 1973), 530. [3]Ibid.